మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ నాగవరం లో కాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాధారణంగా మన శరీరంలో కణ విభజన ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే కొన్ని కారణాల వల్ల ఆ కణాలు నియంత్రణ కోల్పోయి చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఆ స్థితిని కాన్సర్ అని అంటారు. ఈ కణ సమూహాలను కణితి అని పిలుస్తారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధి విజృంభిస్తుంది గత మూడేళ్లలో కొత్త కేసుల సంఖ్య చాలా పెరిగింది. 2020 సంవత్సరంలో 47,620 కేసులు నమోదు కాగా 26వేల38 మంది చనిపోవడం జరిగింది. 2021 లో 485మంది వివిధ రకాల క్యాన్సర్‌ల బారిన పడగా 26,681 మంది 2022లో 49,983 మంది 27,339 మంది మరణించడం జరిగింది. కారణాలు ఏవైనప్పటికీ కూడా అత్యధికమైన మంది వారి యొక్క లైఫ్ స్టైల్, స్వీయ తప్పిదాల వలన టొబాకో ఉత్పత్తులను వాడడం మద్యం సేవించడం అధికమైన మసాలాలతో కూడిన మాంసాన్ని పరిమితి లేకుండా తినడం, ఒత్తిడితో కూడిన జీవితాన్ని కలిగి ఉండడం ఇవన్నీ కూడా క్యాన్సర్ ప్రేరేపించే కారకాలు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని జన్యుపరమైన క్యాన్సర్ కూడా వస్తాయని ప్రపంచవ్యాప్తంగా నేడు రొమ్ము క్యాన్సర్ 11%, ఊపిరితిత్తుల క్యాన్సర్ 11.4%, పెద్దపేగు క్యాన్సర్ 10%, స్టేట్ క్యాన్సర్ 7.3%, స్టమక్ క్యాన్సర్ 5.6%, క్యాన్సర్ 53.9% గా నమోదు అవుతున్నాయని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. మన వంతు బాధ్యతగా ఒత్తిడి లేని గడపాలని, సెల్లుల్లో ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకోవాలని, ఆకూకూరలు, కూరగాయలను ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవాలని మాంసాహారాన్ని నియమితంగా తీసుకోవాలని మద్యం చేయరాదని నాకు వాటికి సంబంధించిన ఉత్పత్తులను వాడడం మానేయాలని ఆయన అన్నారు. ఆహారపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారుజ వనపర్తి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

జిల్లాలో పిల్లలకు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కాల్పోస్కోపిని ఉపయోగించి 2019లో 67మంది మహిళలకు పరీక్షలు చేయగా 17మందికి పాజిటివ్ గా తేలిందని అన్నారు. 2,754 అందుకే పరీక్షలు చేయగా 12మంది పాజిటావ్ గా తేలిందని అన్నారు. వీరందరికి ఫాలో అప్ ట్రీట్మెంట్ కొరకు ఎంఎన్‌వీ క్యాన్సర్ ఆసుపత్రికి పంపిస్తున్నామని వీరికి డాక్టర్ స్లాట్ బుక్ చేయడం చికిత్సలో సహాయం చేయడానికి ఐఆర్‌హెచ్‌ఎస్ ఎన్జీవో భాగస్వామ్యం ఉందని తెలిపారు. ప్రస్తుతం వనపర్తి జిల్లాలో మొత్తం వందల క్యాన్సర్ కేసులు కలవని ఇందులో బ్రెస్ట్ 37ఓరల్ 13 లంకేన్సర్ 14మరి ఇతర క్యాన్సర్లు 91 కలవని ఇందులో అడ్వాన్స్ కండిషన్‌లో ఉన్నాయని అన్నారు. ఎండ్ లైఫ్ కేర్ లో ఉన్న వాళ్లకు మాజిల్లా పాలియాటివ్ సేవా కేంద్రం ద్వారా, ఆలన హోమ్ బెస్ట్ పేషెంట్ కేర్ సర్వీస్ ద్వారా సేవలో అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలోడీఎమ్‌హెచ్‌ఓ రవిశంకర్, డా.సౌభాగ్యలక్ష్మీ, డీసీఓ రవీందర్, సాయిరెడ్డి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

● ఎల్‌ఓసీ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం : ఎంపీ పోతుగంటి రాములు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ పోతుగంటి రాములు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎల్‌ఓసీ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామానికి చెందిన ఉషరాణి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యానికి ఎంపీ రాములును సంప్రదించగా... తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ.60 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించి ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేద ప్రజల మెరుగైన వైద్యానికి భరోసా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పెబ్బేరు,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పెబ్బేరు పురపాలక కేంద్రంలో జరిగే రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సెన్ ఎడ్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శనివారం పురపాలికలో పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం వనపర్తి, పెబ్బేరు మధ్య రోడ్డే విస్తరణ పనులను పరిశీలించి అడ్డుగా ఉన్న ఇళ్లను తీసివేసేందుకు ఇంటి యజమానులతో మాట్లాడి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి,మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, 3వ వార్డు కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, మున్సిపల్ అధికారులు గణేష్ బాబు, రాజశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, భారతి గౌడ్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

నయా జర్నలిస్టు స్మార్ట్ ఫోన్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలంటే పత్రిక జర్నలిస్టు, ఛానల్ రిపోర్టరో కానక్కర్లేదు. సామాజిక స్పృహ, స్పందించే తత్వం ఉండి స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఎంచెక్కా మన దృష్టికి వచ్చిన సమస్యలు ప్రపంచానికి తెలుపవచ్చు. అలా కొందరు సోషల్ జర్నలిస్ట్‌ల అవతారం ఎత్తొచ్చు ఎక్కడేం జరిగినా క్షణాల్లో వార్తలను చేరవేస్తున్నారు. ఓ ఫోటో కొట్టి సమస్యను నాలుగు పదాలతో పోస్ట్ చేసి అందరి దృష్టికి తీసుకువస్తున్నారు. అవసరమైతే నేరుగా అధికారులకు ప్రజాప్రతినిధుల అకౌంట్లకు షేర్ చేస్తున్నారు. ఇప్పుడు స్మార్ట్ ఫోనే నయా జర్నలిస్టుగా మారింది. సోషల్ మీడియా అంటే కేవలం వినోదాత్మక మాద్యమమే కాదు. నేడు ప్రజా సమస్యల పరిష్కారానికో వేదిక. అందుకే ఇప్పుడు ఎంతో మంది సోషల్ జర్నలిస్టులు పుట్టుకొస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగదారులు తమ పని తాము చేసుకుంటూనే సామాజిక మాద్యమాల్లో నయా రిపోర్టింగ్ చేస్తున్నారు. సామాజిక స్పృహ, చుట్టు పరిస్థితులపై అవగాహనతో ఎక్కడ ఏ సమస్య కనిపించిన వెంటనే స్పందిస్తున్నారు. చేతిలోని ఓ ఫోన్‌తో ఫోటో కొట్టి ఆ వెంటనే ఫేస్‌బుక్ లోనూ వాట్సప్ లోను, ట్విట్టర్ లోనూ పోస్టులు పెడుతున్నారు. అవసరమైతే ఏ అధికారికో, ప్రజాప్రతినిధి కో పదేపదే షేర్ చేస్తున్నారు. మరికొందరైతే అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఇంకొందరైతే అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరికొ ఖరీదైన వైద్య చికిత్స చేయిస్తూ ప్రాణాలు నిలుపుతున్నారు..

స్టూడెంట్స్ నుంచి: సోషల్ మీడియాలో విద్యార్థులు, యువకుల నుండి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు రాజ కీయ నాయకులు, ఎమ్మెల్యే మంత్రుల దాకా ప్రతి ఒక్కరు ఉంటున్నారు. కొందరు ప్రజా సమస్యలపై మరికొందరు సేవా కార్యక్రమాల పై దృష్టి సారిస్తున్నారు. అభివృద్ధితో పాటు ఉపయోగపడే ప్రతి సమాచారం చేరవేస్తున్నారు..

ప్రజా సమస్యలు, సేవా కార్యక్రమాలు: సామాజిక మాద్యమాల వేదికగా ప్రజాసమస్యలను వెలుగులోకి తెస్తున్నారు, గుతకల రోడ్డు నత్తనడక అభివృద్ధి పనులు అద్వానపు డ్రైనేజీలు, వీధిలో వెలుగని దీపాలు, కలుషిత తాగునీరు, విద్య. వైద్యం తో పాటు ఎన్నెన్నో సమస్యలు వివాదాలను అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

చురుగ్గా ప్రతినిధులు: జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా సెషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరువవుతున్నారు. ఫేసుబుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లలో తమ అభిప్రాయాలను వెల్లడించడంతో పాటు సమకాలీన రాజకీయ తదితర అంశాలపై స్పందిస్తూన్నారు. తాము నిత్యం పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఎప్పటికప్పుడు పోస్ట్ చేస్తున్నారు. అభిమానులు, కార్యకర్తలతో నిత్యం టచ్‌లో ఉంటున్నారు. ఇంకా తమ అకౌంట్ లకు షేర్ చేసిన పోస్టులకు కూడా స్పందిస్తూ ఉన్నారు. ప్రజా సమస్యలకు తమ పరిధిలో పరిష్కారం చూపుతున్నారు. ఈపద సమయాల్లో అండగా నిలుస్తున్నారు. తమ వంతు సాయం చేస్తూ భరోసా కల్పిస్తున్నారు.

స్వాతంత్రం కోసం పోరాడిన జాతి నాయకుల స్ఫూర్తితో

న్యాయ వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లాలి

● తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

ఇటిక్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: స్వాతంత్ర ఉద్యమ కాలంలో న్యాయవాద వృత్తిలో ఉండి ఎన్నోస వాళ్లను ఎదుర్కొని స్వాతంత్రం కోసం పోరాడిన జాతి నాయకుల స్ఫూర్తితో నేటి న్యాయవాదులు న్యాయ వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద అన్నారు. శనివారం గద్వాలకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తితో పాటు తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి నాగార్జునకు కోర్టు ఆవరణలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, గద్వాల న్యాయమూర్తులు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం కోర్టు ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని హైకోర్టు న్యాయమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి ప్రారంభించారు. లైబ్రరీని న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజుల్లో న్యాయశాస్త్రంలో పట్టా పొందిన వారే అధికంగా పాలన కొనసాగించారని, అంతకుముందు కూడా స్వాతంత్ర ఉద్యమంలోనూ న్యాయశాస్త్రం చిదివిన వారి పాత్ర గణనీయంగా ఉండేదని గుర్తు చేశారు. దాదాబాయి నౌరోజీ, సురెంద్రనాథ్ బెనర్జీ, మోతిలాల్ నెహ్రూ,మహాత్మాగాంధి, డా.బిఆర్ అంబేద్కర్ తదితరులు న్యాయవాద వృత్తినుండే చురుకైన పాత్ర పోషించి స్వాతంత్ర సాధనకు కృషి చేశారని అన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం తొలి ప్రధాని కూడా న్యాయశాస్త్రం అభ్యసించిన వారే కావడం గమనార్హం అని అన్నారు. న్యాయవాద వృత్తి సమాజంలో ఎంతో విలువైనదని, మహానేతల స్ఫూర్తితో క్రమశిక్షణతో వృత్తిని ముందుకు తీసుకెళ్లాలని, వృత్తిద్వారా ఎంతో మందికి న్యాయం అందించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి నాగార్జున మాట్లాడుతూ తాను గద్వాలకు రావడం ఎంతో అదృష్టం అని అన్నారు. పరిపాలన విభాగంలో జిల్లా కోర్టుకు మౌలిక సదుపాయాల కల్పనకు హైకోర్టు నుండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన న్యాయవాదులు మహబూబ్‌నగర్‌లోనే కాక హైదరాబాద్ హైకోర్టులో కూడా పనిచేసే గుర్తింపు పొందారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కోర్టు ఆవరణలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ కోర్టు సముదాయానికి 10 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, ఐడిఓసి కార్యాలయం ప్రారంభం అయ్యాక కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కోర్టులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంలో న్యాయవాదులు అందరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించారు. గద్వాల కోర్టులో పనిచేసిన కీ॥శే॥ వెంకటేష్‌గౌడ్ స్మారకార్థం ఆయన సతీమణి న్యాయవాది వరలక్ష్మి గ్రంథాలయం కోసమని 100 పుస్తకాలు బహూకరించారని వారిని అభినందించారు. సమావేశంలో జిల్లా జడ్జి కనకదుర్గ, జడ్జి కవిత అలంపూర్,గద్వాల న్యాయమూర్తులు అనిరోజ్,ప్రభాకర్, గంట కవిత, గాయత్రి, బార్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, మాడు సుధన్‌బాబు, డిఎస్పీ రంగస్వామి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పునరావాస బాధితులకు అండగా ఉంటాం..!

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: డిండి బ్యాలెన్స్ రిజర్వాయర్ ముంపు బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని అవకాశాలను పరిశీలించి మెరుగైన పునరావాసం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామలైన కేశ్యతాండ, మార్లతాండ పెద్దలతో ప్రాజెక్టు లెవల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు తాండాల కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు 347 కుటుంబాలుగా గుర్తించి వీరికి అవసరమైన మౌళిక సదుపాయాలతో కూడిన పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఒక్కొ కుటుంబానికి రూ.5లక్షలు, ఏజేన్సి ఏరియాలో ఉన్నందున రూ.50వేలు అదనంగా ఇస్తున్నామని, తరలింపు ప్రక్రియకు రూ.50వేలు, తనదైన ప్రాముఖ్యం క్రింద ఒక్కొ కుటుంబానికి నెల రూ.3వేల చొప్పున 12 నెలలకు రూ.36వేలు, దీనికి తోడు ప్రధానమంత్రి అవాస్ యోజన క్రింద మరో రూ.1.25లక్షలు కలుపుకొని మొత్తం రూ.7.61లక్షలు అందిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, తాగునీరు, స్కూల్ బిల్డింగ్, దేవాలయం తదితర మౌళిక వసతుల కల్పనకు రూ.40కోట్లు మంజూరయ్యాయని పునరావాస కమిటి సభ్యులకు వివరించారు. అనంతరం పునరావాస కమిటీ సభ్యులు సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం కల్పిస్తున్న పునరావాస కేంద్రం రిజర్వాయర్‌కు కేవలం 100 మీటర్ల దూరంలోనే ఉందని, అధికంగా నీరు వస్తే తిరిగి ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని, అక్కడ కాకుండా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

వేరే మరెక్కడైన స్థలం కేటాయించి పునరావాసం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఒక్కొ కుటుంబానికి 150 చ॥గజముల స్థలానికి బదులు 250 చ॥గజముల స్థలం కేటాయిస్తూ రేట్ విషయంలో మరోసారి ఆలోచించాలన్నారు. స్పందించిన కలెక్టర్ స్థలం విషయంలో ఆర్డీఓ, ఇరిగేషన్ అధికారులు మారోమారు పరిశీలించి బాధితుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని వాస్తవిక పరిస్థితిని పరిశీలించి నివేధికను ప్రభుత్వానికి అందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అచ్చంపేట ఆర్డీఓ పాండునాయక్, ఇరిగేషన్ డీఈ.చక్రపాణి, డీలింగ్ అసిస్టెంట్ లింగమయ్య, పునరావాస కమిటీ సభ్యులు భాస్కర్, రవి, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● కార్యకర్తలు, సైనికుల్లా పని చేయాలి : రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి

తెల్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని యోగ భవనంలో మండల అధ్యక్షులు గన్నోజు నరెంద్రచారి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శక్తి కేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా ఇంఛార్జిలు, మోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు, తెలంగాణ బిజెపి అధికారంలోకి రావాలంటే గ్రామ స్థాయిలో బూత్ కమిటి పటిష్టత చేయడానికి మూడు బూతులకు ఒక శక్తి కేంద్ర ఇంఛార్జిగా సహ ఇంఛార్జిగా నియమిస్తూ గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ బూతు అధ్యక్షులు కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. అదేవిధంగా ఫిబ్రవరి 10 నుండి ఒక శక్తి కేంద్ర ఇంచార్జి అధ్యక్షతన మూడు బూతులు కలిపి ఒక శక్తి కేంద్రంగా, కార్నర్ సమావేశం నిర్వహించాలని కార్నర్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను,అవినీతిని ప్రజలకు తెలిపి తెలంగాణలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారితో పాటు అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, కొండా నాగేష్, కోశాధికారి యుగెందర్, మాజీ పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాపుసాగర్, సీనియర్ నాయకులు కృష్ణ,రాజు, పరశురాములు,శ్రీశైలం,నిరంజన్,నరేష్, వెంకట్‌రెడ్డి, దామోదర్ రావు, సురేష్, శివ, మహేష్‌గౌడ్, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి

నేరస్తుడు శిక్ష నుంచి తప్పించుకోవద్దు

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఒక్క నేరస్తుడు కూడా శిక్షనుండి తప్పించుకోకూడదని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో పిపి,ఎపిపిలు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు, పోలీస్ సిబ్బంది శ్రమించాలని, న్యాయశాఖా వారి సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలని అన్నారు. అలాగే నేరస్తులకు శిక్షలు పండేందుకు కోర్టు డ్యూటీ పోలీసు అధికారులు కృషి చేయాలని, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేర్తులకు శిక్షపడేలా చూడాలని నేరస్తులు శిక్షల నుండి తప్పించుకోకూడదని అన్నారు. అలాగే కోర్టు, వారెంట్స్, సమన్స్, ఎంసిఎస్ వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బిడబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంటులు)ను క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైందని, నేర రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీస్ సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్‌ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యే వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాంగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టులో ఎఫ్‌ఐఆర్‌లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్షపడేలా కృషి చేయాలని, నేరస్తులకు వారెంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధంగా చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, కోర్టు క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు స్వీకరించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్,సమన్స్,సిసిటిఎన్‌ఎస్‌లో (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టులో ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినవో పెండింగ్ లేకుండా ఉంటుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పిపి జనార్ధన్, ఎపిపిలు, డీఎస్పీ వెంకటరమణరెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్,కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాపడి పూజకు హాజరైన మంత్రి సతీమణి వాసంతి

శివస్వాములు మహాపడి పూజలో పాల్గొన్న మంత్రి సతీమణి వాసంతి

పెద్దమందడి,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: మండల పరిధిలోరి మోజర్ల గ్రామంలో శివ స్వాములు నిర్వహించిన మహాపడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి, మండల నాయకులు వివిధ గ్రామాల శివస్వాములు, భక్తులు, మోజర్ల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వనపర్తి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోదాం ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద భద్రత కట్టుదిట్టంగా కొనసాగించాలని సూచించారు. అలాగే ఆర్డీఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి,ఎంఆర్ఓ రాజేందర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

సుకన్యయోజన పథకంపై గ్రామస్థులకు అవగాహన



దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో శనివారం స్థానిక తపాలాశాఖ అధ్వర్యంలో గ్రామస్థులకు అమ్మాయిలకోసం ప్రవేశపెట్టిన సుకన్యయోజన పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పియం రాహుల్‌కుమార్‌రెడ్డి,పోస్టుమ్యాన్‌లు అనూష ,నరేశ్ ,రాజు,ఇంతియాజ్‌లతో పాటు ప్రాథమిక ఉపాధ్యాయురాలు మాధురి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితుడికి మెకానిక్ అసోసియేషన్ ఆర్థిక సాయం

దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడ్డ దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన బండ్రపల్లి సోహెల్‌కు దేవరకద్ర మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రూ.15 వేల ఆర్థికసహాయం అందజేశారు. కౌకుంట్లలో ఈ ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో దేవరకద్ర మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేశ్,ఉపాధ్యక్షుడు ఫయాజ్‌లతో పాటు దేవరకద్ర మెకానిక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

దేవరకద్ర,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 11 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ.7030 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

దేవరకద్ర, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : దేవరకద్రకు ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీసద్గురు వీరప్పయ్యస్వామి దేవస్థానం క్రీడా మైదానంలో దేవరకద్ర ప్రీమియర్ లీగ్ (డిపిఎల్‌టి 20) సీజన్ 2 ముగింపు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ వీక్షించి టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. కావున కార్యక్రమానికి మండలంలోని క్రీడాకారులు, క్రీడాభిమానులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.

మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటస్వామిగౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

లింగాల, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంపూర్ (వల్లభాపూర్) మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటస్వామిగౌడ్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ నర్సింహగౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ హనుమంతురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

చౌట చెరువులో శవం లభ్యం

అడ్డాకుల,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: అడ్డాకుల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కోట్ల నరసింహ (49) బుధవారం రాత్రి నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. పొలం దగ్గర స్నేహ పంప్ హౌస్ దగ్గర అతని బైక్, బట్టలు చౌట చెరువు దగ్గర కనిపించిన అతని ఆనవాళ్లు మాత్రం కనిపించడం లేదు శనివారం చౌట చెరువలు దగ్గర నీటిలో తేలాడుతున్న అతని శవాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి ప్రమాదం జరిగిన సంఘటన ప్రదేశానికి చేరుకోని అతని భౌతిక కాయాన్ని చెరువు నుండి ఒడ్డుకు తీయించారు. ఘటన స్థలానికి స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్ పరిశీలించారు. శవాన్ని పంచనామా చేయించి పోస్టుమార్టంకి తరలించారు. వారి కుటుంబ సభ్యులను రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు.

క్యాన్సర్ రహిత జిల్లాగా నాగర్‌కర్నూల్‌ను తీర్చిదిద్దుదాం!

●ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాను క్యాన్సర్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అచ్చంపేటలోని అంగిరేకుల శంకరయ్య ఫంక్షన్‌హాల్‌లో జి.బి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ నివారణపై ఏర్పాటు చేసిన అవగా హన సదస్సుకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి భారిన పడి అనేక మంది మహిళలు, పురుషులు తమ ప్రాణాలను కోల్పోతు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, హాజరైన మహిళలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

న్నారని, అచ్చంపేట నియోజకవర్గంతో పాటు జిల్లాలో మహి ళలు ఎవ్వరు క్యాన్సర్ భారిన పడకుండా ఉండేందుకు జి.బి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ గువ్వల అమల ముందుకు వచ్చిందని, ఇందుకు తన వంతుగా పూర్తి సహాయ సహకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. దీని కొరకు హైదరాబాద్ అంకురం ఆసుపత్రి నుంచి ప్రముఖ గైనకాలజిస్ట్‌ను పిలిపించి నేడు మహిళలకు ఇచ్చే క్యాన్సర్,వాటి లక్షణాల నివారణ చర్యలు సూచిస్తార న్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ అనే మహమ్మారిని కలిసికట్టుగా పని చేస్తే ఖచ్చి తంగా నివారించవచ్చు న్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా ఫిబ్రవరి 4వ తేదీన నిర్వహిం చుకుంటున్నామని,వ్యాధి గురించిచర్చించుకోవడం,నివారణకు చర్యలు తీసుకో వాలన్నారు. జి.బి.ఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ గువ్వల అమల మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికా రతతో పాటు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుంద న్నారు. క్యాన్సర్‌పై మహి ళలకు అవగాహన, స్క్రీనింగ్ అనంతరం అసలు క్యాన్సర్ రాకుండా ఉండేం దుకు వ్యాక్సిన్ ఇప్పించే ప్రక్రియకు శ్రీకారం చుట్టను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంకురం ఆసు పత్రి డాక్టర్ సత్యశ్రీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్,మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మి, ఆర్డీఓ పాండునాయక్, ఎన్ఆర్ఐలు జగదీశ్వర్, బస్వ శంకర్, చిరంజీవి, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం : ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం తాడూర్ మండలం పాపగల్ గ్రామానికి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో భీంరెడ్డి, తాహేర్, సత్యనారాయణ, అక్రమ్ పాషా, గౌస్ పాషా,

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

పునేష్,శివుడు, అంజి, మల్లేష్, ఆంజనేయులు, వినోద్, సురేష్, గుర్వయ్య, వెంకట్రాములు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

జామ సాగుతో లాభాలు పొందండిలా..

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పండ్ల మొక్కలను ఒక్కసారి నాటితే చాలు..రైతులకు ఏళ్ల తరబడి ఫలాలను ఇస్తూనే ఉంటాయి. మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతుంటాయి. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాల్లో రైతులు జామ సాగు చేస్తున్నారు. నాటిన రెండు నుండి మూడేళ్లకే దిగుబడి మొదలై రైతులకు ఆదాయం తెచ్చిపెడుతుండటంతో సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. యజమాన్య పద్ధతులు పాటించకపోతే నష్టాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ సీజన్‌లో చాలా మంది ఇలాగే పొరపాట్లు చేసి ఆర్థికంగా నష్టపోయారు. వాళ్లంతా తరువాతి కాపు విషయంలో జాగ్రత్తలు పాటించడం మేలు ఇంతకీ

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం..

ప్రస్తుతం ఉన్న పంట కోసిన తరువాత ఫిబ్రవరి నుండి మే నెల వరకు పంటకు నీరు పెట్టడం ఆపేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీని తరువాత ఏప్రిల్, మే నెలల్లో జామ ఆకు అంతా రాలుతుంది.

జామ ఏడాదికి మూడుసార్లు దిగుబడి

జామలో మెళుకువలు..

మే నెల మొదటి లేదా రెండో వారంలో తోటమ్మ కొమ్మ చివర్లను 50 సెంటీమీటర్ల వరకు కత్తిరించాలి. ఆ తరువాత జూన్ మొదటి వారం వరకు తోటకు తప్పకుండా నీరు ఎరువులు

అందించాలి. వీలైతే పశు ఎరువులను అందించే ప్రయత్నం చేస్తే..తోటలోని చెట్లన్నీ ఒకేసారి చిగురించే ఆస్కారం ఉంటుంది. ప్రతి చిగురు నుండి ఒక పిందె వస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పిందె దశలో చీడలు రాకుండా, కాయవృద్ధి చెందడానికి అందుబాటులో ఉన్న రసాయనాలను పిచికారీ చేయాలి. ముఖ్యంగా తోటలోని కలుపు నిర్మూలించాలి. ప్రస్తుతం ఉన్న కాపు పూర్తయిన తరువాత ట్రాక్టర్ రోటవేటర్‌తో తోటను చదును చేసుకోవాలి. మొక్క చుట్టూ గుంతలు తీసి నీరు నిలిచేలా జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. పూత సమయంలో తోటకు నీటిని అందివ్వకూడదని కేవలం పిందె సమయంలో మాత్రమే అందించాలని చెబుతున్నారు.

రజక భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

శ్రీరంగాపురం,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక రజక సంఘం మండల నాయకులు నాగరాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా రజక సంఘం అధ్యక్షులు విజయ్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ నరసింహ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ శ్రీరంగాపూర్ మండల కమిటీని త్వరలో ఏర్పాటు చేయాలని మండల రజక భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రజకుల పట్ల సానుకూలంతో ఉంది మేడిపల్లిలో 5ఎకరాలలో భూమిలో రూ.5కోట్లతో రజక ఆత్మగౌరవ భవనం నిర్మించనుందని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం,

మండల కేంద్రంలో సమావేశమైన రజకులు

శంకుస్థాపన ఉన్నది కావున జిల్లాలోని అన్ని మండలాల రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, సిట్టి రాజుల శివ, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరిపించాలి

పెద్దమందడి,ఫిబ్రవరి4 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బదిలీలు, పదోన్నతులను ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.పర్వత్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచారంలో పెద్దమందడి మండలంలోని ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎస్‌టీయుటీఎఫ్ టీఎస్ అధికారిక అభ్యర్థి బి.బుజంగ రావుకి మోదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో భాగంగానే ఉపాధ్యాయులకు జరుగుతున్న సమ స్యలను 5సంవత్సరాలకు పైగా 8ఏళ్లకు పైగా ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లకు నోచుకోగా నేడు రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్లకు పచ్చ జెండా ఊపి ఉపాధ్యాయులకు కొంత ఊరట కలిగించినట్లు అయిందని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది బదిలీలలో దొడ్డిదారిన బదిలీలు

కేజీబీవీ పాఠశాలలో ఎమ్మెల్సీ ప్రచారంలో పర్వత్ రెడ్డి

చేయడం విడ్డూరంగా ఉందని ఇటువంటి బదిలీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ రావు, మండల బదులు మధుసూదన్ గుప్తా, శంకర్ నయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి కలెక్టర్‌ను కలిసిన శివసేనా రెడ్డి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జిల్లా నూతన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కలెక్టర్ ను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు విజ్ఞులు, సౌమ్యులని వారికి జిల్లా కలెక్టర్ గా మీ సేవలు అందించాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం వనపర్తి కలెక్టర్ గా బాద్యతలు నిర్వహించి బదిలీ అయిన షేక్‌యాస్మిన్ భాష ను కలిసి ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌కు పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న శివసేనారెడ్డి

నేడు ఎమ్మెల్యే రాక..

వీపనగండ్ల,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి మన ఊరు మనబడి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడితో విద్య వ్యవస్థను రూపు రేఖలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలొ పెట్టుకొని విద్యకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ మేఘారెడ్డి

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

పెద్దమందడి,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో అనారోగ్యంతో నరేష్ మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం చేసినట్లు స్థానిక సర్పంచ్ రమేష్ తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నుండి కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. మృతుని కుటుంబ పరిస్థితి బాగా లేనందున మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సుల్తాన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

దేవాలయ ధ్వజ స్థంభం కోసం రూ.1లక్ష విరాళం ఇచ్చిన ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: దేవాలయ ధ్వజ స్థంభం ఏర్పాటు కోసం ఎంపీపీ మేఘారెడ్డి తన సొంత నిధుల నుండి రూ.1లక్ష గ్రామ సర్పంచ్‌కి దేవాలయ కమిటీకి మండల ఎంపీపీ మేఘారెడ్డి అందజేశారు. పెద్దమందడి మండలం చీకరుచెట్టు తాండాలో అభయాంజనేయ స్వామి ఆలయం ముందు ధ్వజస్థంభం ఏర్పాటు కోసం అందజేశారు. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర ధ్వజస్థంభం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కలిసి ఎంపీపీ ని కోరగా తానే ధ్వజ స్తంభం ఏర్పాటుకు అయ్యే ఖర్చును భరించి ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం శనివారం విరాళం అందజేశారు.

ధ్వజ స్థంభం నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎంపీపీ

నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలి

■ నేరస్తులకు శిక్షలు పడడంలో పోలీసులు సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండాలి : డీఎస్పీ కె.సత్యనారాయణ

మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ, హాజరైన పోలీస్ అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: శనివారం ఉదయం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పోలీస్ అధికారులతో డీఎస్పీ కె.సత్యనారాయణ, నారాయణపేట పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌లు పాల్గొని పోలీస్ స్టేష న్‌లలో కేసులు నమోదైనప్పటి నుండి కోర్టులలో చార్జిషీట్ అయిన కేసులలో జరిగే పొరపాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిపి సురేష్ పోలీస్ అధికారులతో చర్చించి సమస్యలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్య నారాయణ మాట్లాడుతూ కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కంటెస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేందుకు సంబంధిత అధికారులు కోర్టు,మెడికల్ డిపార్టుమెంట్, ఎఫ్ఎస్ఎల్ అధికారులతో పోలీసులు సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని అన్నారు. నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక, వైద్య ఆధారాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్తులకు కోర్టులో శిక్షలు విధించడం జరుగుతుందని తద్వారా నేరస్తుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్తుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్తులకు శిక్షపడటం ద్వారా బాధితులకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరు గుతుందని డీఎస్పీ అన్నారు. నేరానికి పాల్పడిన నేరస్తుడికి కనీసం ఆరునెలల నుండి ఒక సంవత్సరం లోపైనా శిక్షప డడం ద్వారా నేరస్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోకముందే నేరస్తు డికి శిక్ష విధించడం ద్వారా నేరస్తులకు నేరాలు చేయాలంటే భయ పడతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికా రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోభాలకు,ఒత్తిడికి, ఇబ్బందులకు గురిచేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధి తులతో మాట్లాడాలని సూచించారు. సాక్షుల వివరాలు నిందితులకు షేర్ చేయకుండా జాగ్రత్త పడాలని, ఏదైనా కేసు ట్రయ ల్స్‌కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్ 2 స్టేట్మెంట్ చదివి వినిపించాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు అయిన ప్పుడు ఇన్వెస్టిగేషన్ అధికారులు పార్టు 2 స్టేట్మెంట్ వ్రాసే క్రమంలోమ్యాటర్ సాగదీయకుండా కావాల్సినపాయింట్స్ వచ్చే విధంగాసాక్షుల మాండలిక భాషలోనే వ్రాసేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటిరోజే సీజర్ ప్రాపర్టీని కోర్టులో ప్రొడ్యూస్ చేసేటట్లు చూసుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు ప్రాపర్టీ రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలని ఆదేశించారు.కోర్టు కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలని కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని, ఎప్పటికప్పుడు సిసి నంబర్లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలాచూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు.కోర్టు డ్యూటీఅధికారులు, లైసెన్సింగ్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు సమిష్టిగా పనిచేసి శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఐలు రవిబాబు, ఎస్సైలు సురేష్, రాములు, నరెందర్, రమేష్, శ్రీనివాస్‌రావు, కోర్టుడ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా బీజేపీ పార్టీ..

కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భిల్లాఘణపురం,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి, మండల ఇన్చార్జి శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. శక్తి కేంద్ర ఇన్చార్జీలను, బూతు అధ్యక్షులు బీజేపీ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రతి గడపకు కుటుంబానికి చేరే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు ఇవ్వకుంటే గ్రామ సర్పంచులు చాలా ఇబ్బందులలో ఉండేవారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి సర్పంచులకు పని కల్పించారని అన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అరాచక పాలనను గ్రామాల్లో ప్రతి కార్యకర్త ఉండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శివశంకర్, ఉపాధ్యక్షులు రాంచందర్, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, రాజు, భద్రయ్య, మన్నెం, రామస్వామి, హేమంత్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన అఖిలపక్ష ఐక్యవేదిక

కలెక్టర్‌కు బొకేతో మర్యాదపూర్వకంగా కలిసి అఖిలపక్ష నాయకులు

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 04 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని అచలపక్ష ఐక్యవేదిక నాయకులు మార్యదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా వనపర్తికి వచ్చిన జిల్లా కలెక్టర్ కి వనపర్తి సమస్యల గురించి వివరించి పేద పిల్లలకు ఇవ్వడానికి నోటు బుక్కులు, పెన్నులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఒక కలెక్టర్ కొత్త వరవడి సృష్టిస్తూ తనను కలిసేవారు బొకేలు, శాలువాలు తేవద్దని వాటి ఖర్చుతో పేద పిల్లలకు నోటుబుక్కులు, పెన్నులు తెమ్మని చెప్పడం చాలా గొప్ప నిర్ణయం అని ఇది అందరు పాటించాలని ఇలాంటి వాటితో సమాజం మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, రమేష్, రాజనగరం రాజేష్, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుంత తండా బ్రిడ్జి పనులను ప్రారంభించిన జడ్పీ చైర్మన్

రోడ్డునిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

వనపర్తి రూరల్,ఫిబ్రవరి4 ప్రభాతవార్త: వనపర్తి మండలంలోని అప్పాయిపల్లి గ్రామం నుండి గుంత తాండా గ్రామం మధ్యలో గుంత తాండా గ్రామ పంచాయితీ పరిధిలో బ్రిడ్జి నిర్మాణం పనులు జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ సానే కిచ్చా రెడ్డి, ఉమ్మడి కాశీంనగర్ ఎంపీటీపీ నాగరాజు, గుంత తాండా సర్పంచ్ పార్వతమ్మ, గ్రామ పెద్దలు రవి, బంజార గిరిజన సమాఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షులుసునీల్ నాయక్, గ్రామ పెద్దలు యువతి, యువకులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వవిద్యార్థుల రూ.51వేల విరాళం

దేవరకద్ర,ఫిబ్రవరి4 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం పాఠశాలలో చదివిన పూర్వవిధ్యార్థులు రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. పాఠశాలలో 1977-78 బ్యాచ్‌కు చెందిన పూర్వ విధ్యార్థులు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వప్నకిషన్‌రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొన్న పూర్వవిధ్యార్థులు ఈ విధంగా విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. వీరిని వివిద పాఠశాలలో చదువుకొన్న పూర్వవిధ్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహ్మలు, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హఖ్, ఉపాధ్యాయులు,పూర్వవిధ్యార్థులు లక్ష్మీ,నరసింహ్మచారి,వెంకటేశ్వర్లు,జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

●ఆర్ఐ డేవిడ్ విజయ్‌కుమార్

వీక్లీ పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం ఆర్ఐ డేవిడ్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, నారాయణపేట సర్కిల్ పోలీసులుకు వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. పరేడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని, ప్రతిరోజు తను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుంది. పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, సమయ పాలన, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో ఎలాంటి సమస్యలు ఉన్న, తన సర్వీస్‌కు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆర్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

మనోధైర్యం..చిరునవ్వులతో రోగాలను జయించండి

●జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: రోగులకు చిరునవ్వే జీవితంలో వెలుగులు నింపుతుందని నాగర్‌కర్నూల్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ దినోత్సవం సందర్భంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. జిల్లా జడ్జీ రోగులతో మాట్లాడుతూ ఆపరేషన్ చేయించుకొని ధైర్యంగా ఉండాలన్నారు.ఆసుపత్రిలో మంచి వైద్యులు ఉన్నారని, రోగులకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన డాక్టర్లకు సమాచారమిచ్చి తగిన సహాయం పొందాలన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని, ఆపరేషన్లు చేయించుకున్నవారిని పరామర్శించి వారి అభిప్రాయాలను సేకరించారు. కాన్సర్ వ్యాధి అంటే భయపడాల్సిన పని లేదని, నేడు అనేక మందులు వచ్చాయన్నారు. కాన్సర్ వ్యాధి రాకుండా ఉండటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పాలెం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కాన్సర్ సర్వైవర్స్‌డే సందర్భంగా అధికారులు వివిధ మండలాలు, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త, అదనపు పీపీ భవాని భాయి, వైద్యులు రాజేష్‌కుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు

దేశానికి రోల్ మాడల్‌గా తెలంగాణ ప్రభుత్వ పథకాలు

- బీఆర్ఎస్ పార్టీ దేశ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ దేశ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడ లేని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, దేశానికి తెలంగాణ ప్రభుత్వ పథకాలు రోల్ మాడల్‌గా నిలిచాయని బీఆర్ఎస్ పార్టీ దేశ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఆయా రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆలోచిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర పథకాలను కాపీ కొట్టి రైతుబంధు పథకం బదులు కిసాన్ బంధు క్రింద అమలు చేస్తుందని, మిషన్ భగీరథను జలజీవన్ మిషన్‌తో పాటు ఇతర పథకాలను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని సైతం ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల ఆధరణచూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు గగ్గొళ్లు పెడుతున్నారన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ సుభాష్,చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీరాములు, శ్రీను, జంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్,ఫిబ్రవరి4 ప్రభాతవార్త: బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8,9వ తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్ చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్రన టకార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ చట్టసభలో 50% రిజర్వేషన్ లను కల్పించకుండా బీసీలను తీవ్ర అన్యాయం గురిచేస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన ఆర్థిక బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.2వేలకోట్లు కేటాయించడం సిగ్గుచేటని ఈ దేశంలో దాదాపు ఉన్న రూ.72కోట్ల మంది బీసీ ప్రజలకు ఈ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈరెండు వేల కోట్లతో కనీసం బిస్కెట్లు కూడా కొనుక్కోవడానికి వీలుకాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కేంద్రం ఈ అంశాన్ని పునర్ సమీక్షించుకోని బీసీలకు రెండు లక్షల కోట్ల రూ.లతో బడ్జెట్‌ను కేటాయించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి, నాయకులు గండు శివుడు, మున్సిపల్ కౌన్సిలర్లు బండారు రాధాకృష్ణ, పెండెల నాగన్న యాదవ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు అరవింద్, పాండు, రవి, తదితరులు ఉన్నారు.

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పశువులకు చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

గండీడ్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జిన్నారం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిన్నారం సర్పంచ్ ఖాజప్ప, మండల రైతుబంధు అధ్యక్షుడు గోపాల్, గ్రామ రైతుబంధు అధ్యక్షులు చంద్రయ్యలు ప్రారంభించారు. ఈ శిబిరంలో 42 పశువులకు గర్భకోశ పరీక్షలు, 25 దూడలకు నట్టల నివారణ మందులు తాపడం, 32 దూడలకు బ్రుసెల్లా వ్యాధి నివారణ టీకాలు, 15 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది. ఈ శిబిరంలో పశువైద్య సిబ్బంది డా.రాంప్రసాద్, మంగమ్మ, జయంతి, రాములు, మల్లయ్య, గోపాల్, నిరంజన్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మూసాపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంకల్‌మద్ది గ్రామానికి చెందిన అనపటి చిన్న లక్ష్మమ్మ శనివారం తెల్లవారూమున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం సభ్యులు మృతురాలు కుటుంబ సభ్యులు అనుపటి బాలస్వామికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కోట్లరవి, మేకల చంద్రశేఖర్, మేకల ప్రభాకర్, వాకిటి నరహరి, మేకల ఆంజనేయులు, పిట్టల కురుమూర్తి, అనుపటి లక్ష్మణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మారాజు మా ధృవన్న

పాఠశాల విద్యార్థులకు వాటర్ ట్యాంక్‌ను అందజేస్తున్న దృశ్యం

జడ్చర్ల,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: బాదేపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు త్రాగునీటి సౌకర్యార్థం పట్టణంలోని చంద్రశేఖర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బాద్మి ధ్రువ వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నుండి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన పట్టణంలోని విద్యార్థినీ, విద్యార్థులకు మా సొసైటీ ద్వారా అవార్డు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.కవిత, పట్టణవాసులు శివ, నర్సింలు గుప్తా,గోనెలరాధాకృష్ణ,పాఠశాలఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నేడు పేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పర్యటన

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : కోయిల్‌కొండ మండలంలో నేడు నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పర్యటించడం జరుగుతుందని ఎంపిపి శశికళ, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బి. కృష్ణలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా మండలంలోని హనుమాన్‌గడ్డ గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి మండలంలోని అభంగపట్నంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు. కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రసంగిస్తారనివారు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు.

అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన షాపులను తొలగించాలి

షాపు నిర్వాహకులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఎంక్రోచ్‌మెంట్ షాపులను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌరస్తా, ఎల్లికల్ చౌరస్తాతో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన నిర్వాహకులతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడి షాపులను తొలగించాలని సూచించారు. షాపులను తొలగించని యెడల చట్టరీత్యమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 20 లక్షల మంది రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని కేరళ రాష్ట్రంలో కొనసాగుతున్న సహార యాప్‌ను తెలంగాణలో అమలు చేయాలని, కార్మికులకు అనువైన చోట అడ్డా సౌకర్యం కల్పించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్స్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా అధ్యక్షులు కురుమూర్తి ఆనంద్, ఉపేందర్, శివ, మల్లేష్, సాయి కుమార్, రాము శివయ్య, ప్రకాష్, వినోద్, కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

వెల్దండ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని శంకర్‌కొండ తాండకు చెందిన ఇస్లావత్ శాంతి గత 15 రోజుల క్రితం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శాంతిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు ఆదివారం సమకూర్చారు. కార్యక్రమంలో సభ్యులు నారాయణనాయక్, రవీందర్‌నాయక్, గోప్యనాయక్, రాజు నాయక్, కీమ్యనాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వేతనాల పెంపు కొరకు మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

వీపనగండ్ల,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మిషన్ భగీరథ నీటిని విడుదల చేసే కార్మికులు వేతనాలు పెంచాలని శనివారం 7వ తేదీన హైదరాబాద్‌లో ఇంద్రపార్కు దగ్గర మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. మిషన్ భగీ రథ వేతనాల పెంపై మహాధర్నా కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చాపలరవి, పలుస రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ అయ్యూబ్ గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డిలు పరామర్శించారు. అనంతరం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20వేల ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతుడి కుటుంబ సభ్యులకుఅందించారు.కార్యక్రమంలో నాయకులు సాధిక్, ఖాదర్, వెంకటేష్, పురుషోత్తం, వహిద్, గోవర్ధన్, రియాజ్, జలాల్, హసన్ తదితరులు ఉన్నారు.

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలి

గీత కార్మిక రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్.రామన్‌గౌడ్

పెబ్బేరు,ఫిబ్రవరి4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2023-24 బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని గౌడజన గీతకార్మిక తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పెబ్బేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నా రని సెంటు భూమి కూడా లేకుండా వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న వారు లక్షలాది మంది ఉన్నారని అన్నారు. ప్రమాదమని తెలిసి కూడా బ్రతుకు దెరువు కోసం వృత్తిని చేస్తున్నారని ఈ ఆర్థిక సంవత్సరంలో 550 మంది ప్రమాదవశాత్తు చెట్టుపై నుండిజారి పడ్డారని వీరిలో 90 మంది చనిపోయారని గుర్తు చేశారు. 460మంది వికలాంగులు అయ్యారని ఇంత ప్రమాదాలు ఏ వృత్తిలో లేవు అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గీత కార్మికులకు ఎలాంటి రుణ సౌకర్యం కల్పించడం లేదని అన్నారు. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి హరీష్ రావు రూ.100కోట్లు కేటాయించామని చెప్పారు కానీ ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు అన్నారు. అవి వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలని సభ్యులందరికి ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని వృత్తికి ఉపయోగపడే విధంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్ సీజన్ లో ఇతర పనులు చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాబోయే బడ్జెట్ లో రూ.5వేల కోట్లు కేటాయించి సొసైటీలకు భూమి కల్లుకు మార్కెట్ నీరా,తాటి, ఈతఉత్పత్తులు పరిశ్రమలు నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పండిత పీఈటీల పదోన్నతులకై డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వినతి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పండిత పీఈటీ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పండిత పీఈటీల పదోన్నతులకై వినతి పత్రం అందించారు. గత నాలుగు రోజుల నుంచి పండిత పీఈటీలు 9,10వ తరగతుల బోధనలను బహిష్కరిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు కేసు నెపంతో పీఈటీ, పండితల పదోన్నతులపై కాలయాపన చేస్తూ అన్యాయం చేస్తున్న ప్రభుత్వం తక్షణమే 110 జీవో ప్రకారంగా పదోన్నతులు ఇచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాసులు, శేఖర్‌బాబు, శేఖర్, విజయ్‌కుమార్, శ్రీనివాసులతో పాటు మరో 30 మంది పీఈటీ, పండితులు తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ

పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న డి.నారాయణ

వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: కందిరీగ తాండ గ్రామంలో బీజేపీ కార్యకర్త ఎద్దుల రవి తండ్రి ఎద్దుల గోపాలస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్శి డి.నారాయణ శనివారం ఎద్దుల రవి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎద్దులగేరి ప్రజలు ఆపదలో ఆదుకున్న బీజేపీ నాయకుడు డి.నారాయణ ను అభినందించారు. సొంతవారే సహాయం చేయడానికి ముందుకు రాని రోజుల్లో పార్టీ కార్యకర్త తండ్రి మరణిస్తే ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. వీరితో పాటు స్థానిక గ్రామ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ నాయుడు, బీజేపీ వనపర్తి మండల అధ్యక్షుడు అదే విధంగా జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, గ్రామ పెద్దలు ఎద్దుల తిరుపతయ్య,ఎద్దుల స్వామి, ఎద్దులరాములు, ఎద్దుల వెంకట స్వామి,సుదర్శన్, భాష శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రంలో మహాసుదర్శన హోమం

భిల్లాఘణపురం,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రంలో శ్రీఅలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం మహాసుదర్శన హోమం ను వేద పండితులు మంత్రోచ్చరణ మధ్య ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వారికి బలి హరణం చేసి గజ వాహనంపై ఊరేగించి సుదర్శన హోమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు భక్తి తన్మయత్వంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అఖండ భజనలు చేస్తూ ఆలయం ఆవరణలో గోవింద నామస్మరణ మారుమోగింది. సాయంకాలం స్వామి వారు హంస వాహనంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మహా సుదర్శన హోమం అనంతరం భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా స్వామివారి సూర్యప్రభవాహనసేవ

మన్యంకొండలో సూర్యప్రభవాహనసేవ నిర్వహిస్తున్న దృశ్యం

దేవరకద్ర,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారి సూర్యప్రభవాహనసేవను అంగరంగా వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు రాత్రి స్వామివారి వివిధ సేవలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాల 4వ రోజు ఈ విధంగా సూర్యప్రభవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడ వివిదపూజలను నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది.స్వామివారి దర్శనానికివచ్చిన భక్తులుదాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలుసమర్పించారు.తలనీలాలుసమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు: మన్యంకొండలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారు సూర్యప్రభవాహనపై ఊరేగుతూ స్వార్ణాభరణ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో స్వామివారికి దాసంగాలు పెడుతున్న భక్తులు

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

డీఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళితులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీకి కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో జరిగిన దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఎస్టీ, ఎస్సీ కేసులను నిర్వీర్యం చేసేందుకు దళితులపై సైతం కౌంటర్ కేసులు పెట్టడం సమంజసం కాదని వివరించడం జరిగింది. ఈ కేసుపై పూర్తిస్థాయిలో న్యాయ విచారణ చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరాములు,తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, పిన్నంచర్ల మాజీ సర్పంచ్ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మానస, వామపక్షాల నాయకులు సత్యం, రాబట్, వెంకటయ్య, శివరాములు తదితరులు ఉన్నారు.

పంటలకు రక్షణగా చీరలు ఏర్పాటు చేయాలి

విద్యుత్ కంచెలకు బదులుగా చీరలను ఏర్పాటు చేసినట్లయితే పందులు, కోతుల బెడదల నుండి పంటలను కాపాడుకోవచ్చు : వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

వేరుశనగ పంటలకు రక్షణగా చీరలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్న ఏఓ

లింగాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: రైతులు తమ పొలాల చుట్టు పంటలకు రక్షణగా విద్యుత్ కంచెలకు బదులుగా చీరలను ఏర్పాటు చేసినట్లయితే పందులు, కోతుల బెడదల నుండి పాటలను కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం లింగాల శివారులోని రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 11250 ఎకరాలలో వేరుశనగ పంటలు సాగు చేశారని తెలిపారు. 15, 25 రోజుల్లో వేరుశనగ పంట కోతకు వస్తుందని తెలిపారు. రైతులు పందులు, కోతుల బెడదల నుండి పంటలను కాపాడుకోవడానికి విద్యుత్ తీగలు అమర్చుతున్నారని ఈ విధంగా అమర్చడం వల్ల రైతులు, పశువులకు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు రాత్రి సమయంలో పొలాలలో శబ్దాలు చేసే పరికరాలు పెట్టడం వల్ల పొలాల వద్దకు కాపలాగా పోవాల్సిన అవసరం ఉండదని అన్నారు.రైతులు పొలాల చుట్టు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకుండా చీరలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పొలల చుట్టు రక్షణగా విద్యుత్ కంచెలు కాకుండా వేరే పద్ధతులు చాలా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు చీడ పీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలని వినతి

దళితులకు పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఢిల్లీ అధికార ప్రతినిధికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఇటిక్యాల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతుండగా ఈ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథంకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. శనివారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం స్వగృహంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాయకంటి రామదాసు మాదిగ, సలహాదారు సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, కాశపోటు జాన్ మాదిగలు కలిసి పార్లమెంట్ సమావేశాలలో దళితులకు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం వారితో మాట్లాడుతూ 2008వ సంవత్సరంలో జస్టిస్ ఉషమెహ్రా కమిషన్ ఎస్సీ వర్గీకరణ నివేదిక ఇవ్వడం అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం వేగవంతం చేయడం జరిగిందని నిరంతరం ఎప్పటికప్పుడు ఎస్సీ వర్గీకరణ విషయంలో దృష్టి పెట్టినట్లు అలాగే కేంద్రంలో దళిత మంత్రులు, పార్లమెంట్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులకు ఆయన హామీ ఇచ్చారు.

నిరుపేద కుటుంబాలకు అండ ఎమ్మెల్యే మర్రి

సామూహిక వివాహాల ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న ఎంపిటిసి ఆర్. రమేష్

తెల్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: నిరుపేద కుటుంబాలకు అండగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఉన్నారని తెల్కపల్లి ఎంపిటిసి, కమ్మరెడ్డిపల్లి క్లస్టర్ ఇంఛార్జి ఆర్. రమేష్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎంజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించే సామూహిక వివాహాల ఆహ్వాన పత్రికలను శనివారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నిరుపేదల కుటుంబాలకు పెద్దన్నగా ఉంటూ వారికి కావలసిన అన్ని సదుపాయాలను అందిస్తూ అన్ని రకాల వసతులు ఏర్పరిచి ఈ సామూహిక వివాహాలను చేయడం ఎంతో ఆనందించదగిన విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సామూహిక వివాహాలకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సులార్న్, ఉపసర్పంచ్ జానకిరామ్‌రెడ్డి,మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి భరత్,వార్డు సభ్యులు శివ,సోషల్ మీడియా ఇంచార్జి భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పీటిసి

మిడ్జిల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండలంలోని మల్లాపూర్ గ్రామంలో రూ. 20 లక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో సిసిరోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, విష్ణువాసురెడ్డి,దశరథచారి, వెంకటయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ

మల్దకల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం, దాసరిపల్లి, పావనంపల్లి, పెద్దపల్లి, అమరవాయి గ్రామాలలో శనివారం నర్సరీలను ఎంపిడిఓ జి. కృష్ణయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో పదివేల ప్లాస్టిక్ బ్యాగులో విత్తనాలు నింపి నీటి తడులు అందించిన 80 శాతం మాత్రమే మొలకలు వచ్చాయని మిగతా 20 శాతం రాలేదన్నారు. వీటి స్థానంలో విత్తనాలు తెచ్చి నాటించాలని ఎంపిడిఓ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం ప్రతి గ్రామ పంచాయతీ నుండి పదివేల మొక్కలు జూన్ నాటికి సిద్ధం చేయాలన్నారు. ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మొక్కలు ఎండకుండా వాటిపై షెడ్‌నెట్ ఏర్పాటు చేయాలని వన సేవలకును ఆదేశించారు. ఎండాకాలం ఎక్కువవుతుందని త్వరగా షెడ్‌నెట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నర్సరీలో పిచ్చి మొక్కలు వచ్చినందున వాటిని ఉపాధి హామీ కూలీలతో తొలగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్న, శారద, జయరాములు, పద్మమ్మ, భరత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు రాజేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీచుపల్లిలో సీతారాముల కళ్యాణం

ఇటిక్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని బీచుపల్లి కోదండ రామాలయంలో శనివారం స్వామివారి పునర్వసు జన్మనక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు దత్తుస్వామి వెంకటస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మిడ్జిల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సెంట్ మేరీస్ హై స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. శనివారం జడ్పీటిసి శశిరేఖ బాలు, ఎంపిపి తిరుపతమ్మ రవి గౌడ్‌లు పాఠశాలను సందర్శించి విద్యార్థుల బోధనాతీరును తిలకించారు. తోటి విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేస్తుంటే తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయని, రాబోయే కాలంలో మంచిగా చదువుకుని నిజ జీవితంలో ఉపాధ్యాయులుగా మారాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆవరణలో ఎంపిపి, జడ్పీటిసిలను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులలో విద్యాశాఖ మంత్రిగా ప్రణీత, ఎమ్మెల్యేగా లక్ష్మణ్ సాగర్, కలెక్టర్‌గా అక్షయ్, డీఈఓగా వర్ధిని, డిప్యూటి డీఈఓగా ఎలీనా,తహసిల్దార్‌గా గణేష్,ఎంఈఓగా నరేష్, సుధాకర్, ఛైర్మన్లు జోకరణ్, కరస్పాండెంట్‌గా మునీష్,ప్రిన్సిపాల్‌గాచరణ్ తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.కార్యక్రమంలో జడ్పీటిసి శశిరేఖబాలు,ఎంపిపి తిరుపమ్మ రవిగౌడ్,కిసాన్‌మోర్చా జిల్లాకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్‌జోసెఫ్,ఉపాధ్యాయులు జాన్‌ప్రకాష్, లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల కార్యకర్తల సమావేశం

మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: నవాబ్‌పేట మండల కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ కమిటీల నిర్మాణం, భవిష్యత్తులో రాజ్యాధికార యాత్ర కార్యాచరణ, మండల స్థాయి కేడర్ క్యాంపు తదితర ఎజెండా అంశాలపై చర్చించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు తోకల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య, జడ్చర్ల అసెంబ్లీ ఇంఛార్జి ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు లీడర్ శ్రీను, నవాబ్‌పేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, మండల కమిటి నాయకులు చంద్రశేఖర్,ఆంజనేయులు,కొల్లూరు వెంకటయ్య,కాకర్లపహాడ్ చెన్నయ్య, పోమాల్ పిడుగు లక్ష్మణ్, భానుప్రసాద్, లక్ష్మణ్ నాయక్‌లు పాల్గొన్నారు.

పట్టుబడిన అక్రమ ఇసుక ప్రభుత్వ పనులకు తరలింపు

పట్టుబడిన ఇసుకను ప్రభుత్వ పనులకు సాతర్ల సర్పంచ్ జయచంద్రారెడ్డికి టిప్పర్ ద్వారా తరలిస్తున్న తహసీల్దార్

ఇటిక్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో గద్వాల రోడ్డువెంట ఉన్న శ్రీరామ్‌నగర్ కాలనీలో అక్రమంగా తరలించిన ఇసుక డంపులు నిల్వ ఉండగా సమాచారం అందుకున్న ఇటిక్యాల రెవెన్యూ అధికారులు, పోలీసులు 90 క్యూబిక్ మీటర్ల ఇసుక డంపులను రెండు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రభుత్వ పనులు మన ఊరు మనబడి పనుల కోసం కేటాయించినట్లు సీనియర్ అసిస్టెంట్ అజిత్ తెలిపారు.ఆ గ్రామ సర్పంచ్ జయచంద్రారెడ్డికి ఇసుకను తహసిల్దార్ సుబ్రహ్మణ్యం,సీనియర్ అసిస్టెంట్ అజిత్‌ఆధ్వర్యంలోఏడు టిప్పర్ల ద్వారాఇసుకను తరలించే ఏర్పాటు చేపట్టారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

లింగాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం అప్పాయిపల్లి గ్రామానికి చెందిన పుట్ట నిరంజన్ (38) తన వ్యవసాయ పొలంలో వేరుశనగ పంటను సాగు చేస్తున్నాడు. కాగా పంటకు నీళ్లు పెట్టేందుకు బోరు మోటార్ స్టార్టర్‌ను ఆన్ చేయడానికి వెళ్లగా ప్రమాదశాత్తు స్టార్టర్‌లోని విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మల్లమ్మ, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. మృతుని అన్న మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన బంగారి వెంకటేష్

రాజాపూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: జనహృదయ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అన్ని మండలాల యూత్ వింగ్ నాయకులకు, గ్రామ యువ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. రాజాపూర్ మండల యూత్ తరపున నియోజకవర్గ యూత్ వింగ్ తరపున మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏటా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించాలని కోరారు.